క్లుప్తంగా

ఉగాదిని ఆనందంగా జరుపుకోవాలి



పిరియా సాయిరాజ్

కవిటి: శోభకృత్ నామ సంవత్సరంలో కర్షకులు, కార్మికులు బాగుండాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు ప్రజలందరూ ఎంతో ప్రధానంగా భావించే ఉగాదిని ఆనందంగా జరుపుకోవాలని, అన్నిరంగాల్లో విజయాలు సాధించాలని కోరుకుంటున్నానన్నారు. ఆర్థికంగా, ఆయురారోగ్యాలతో తులతూగాలన్నారు.

పదిలో శతశాతం ఫలితాలు సాధించాలి

కవిటి: వచ్చే నెల మూడో తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు శతశాతం ఫలితాలు సాధించాలని వైస్ ఎంపీపీ పూడి నేతాజీ ఆకాంక్షించారు. జగతి జడ్పీ ఉన్నతపాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయుడు విద్యార్థులకు పరీక్ష సామగ్రిని సమకూర్చగా .. నాయకులు పంపిణీ చేశారు. సర్పంచ్ పూడి వరప్రసాద్, గ్రామపెద్ద పూడి వెంకటేశం, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు బావన నాగరాజు, హెచ్ఎం డి.అర్జునుడు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు బానిసకావద్దు

సోంపేట: విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. జిల్లా పోలీసుశాఖ ఆదేశాల మేరకు సోంపేట పోలీసు స్ఫూర్తిటీం ఆధ్వర్యంలో జింకిబద్ర పాఠశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మత్తు పదార్థాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బాలబాలికలకు అవగాహన కల్పించారు. దిశ చట్టంపై సమగ్రమైన అవగాహన, సమాజంలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలను సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి

కంచిలి: ప్రతి పదేళ్లకోసారి ఆధార్ కార్డును అప్‌డేట్ తప్పనిసరిగా చేసుకోవాలని ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి అన్నారు. మండపల్లి గ్రామ సచివాలయంలో రెండు రోజులుగా చేపడుతున్న ఆధార్ స్పెషల్ డ్రైవ్ ప్రక్రియను మంగళవారం పరిశీలించారు. ఈ కేంద్రంలో రోజుకు 50 ఆధార్ కార్డులను అప్‌డేట్ చేసిన డిజిటల్ అసిస్టెంట్ బాబుద్దిన్‌ఖాన్‌ను అభినందించారు.

శాసనాంలో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువకులు

కంచిలి: రాజ్‌గురు సుఖ్‌దేవ్ భగత్‌సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా పి.శాసనాం గ్రామంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ప్రాణదాత బ్లడ్‌బ్యాంకు వారు రక్తదాన శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. 20 మంది యువకులు రక్తదానం చేశారు. డీవైఎఫ్ఐ ప్రతినిధులు సంగారు లక్ష్మినారాయణ, కప్ప గోపీనాథ్, మండల సంఘ నాయకుడు అయినింటి లోకనాథం, లక్ష్మణ్, వినోద్ పాల్గొన్నారు.

ఆక్వా సాగుకు ప్రోత్సాహం

- ఏడీ ప్రసాద్ నాయక్



మాట్లాడుతున్న ప్రసాద్ నాయక్

ఇచ్ఛాపురం రూరల్: తీర ప్రాంతం ఆక్వా సాగుకు అనుకూలమైనదని, ప్రభుత్వం దీన్ని ప్రోత్సహిస్తోందని సముద్ర ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి సంస్థ ఏడీ ప్రసాద నాయక్ అన్నారు. డొంకూరు గ్రామంలో ఎంపేడ ఆధ్వర్యంలో ఆక్వా కల్చర్‌లో యాజమాన్య పద్ధతులు-విభిన్న జాతుల పెంపకంపై రైతులతో మంగళవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రొయ్యల సాగులో రైతులు అవగాహన పెంచుకోవడం ద్వారా మంచి దిగుబడి సాధించవచ్చునన్నారు. ప్రభుత్వం రాయితీపై ఆక్వా రైతులకు పలు పథకాలు అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రొయ్యల సాగులో అధిక దిగుబడి సాధించిన రైతులను సత్కరించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడీ సత్యన్నారాయణ, సీనియర్ శాస్త్రవేత్త డి.వై.ఎస్.కృష్ణమూర్తి, ఎఫ్‌డీఓ సలాడి ముసలనాయుడు, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, సర్పంచ్ బుడ్డ కల్యాణ్ పాల్గొన్నారు.

ధాన్యం ఉంటే ఆర్‌బీకేలకు తెలపండి

మందస: ఖరీఫ్ సీజన్‌లో పండించిన ధాన్యం ఉంటే ఈ విషయాన్ని రైతు భరోసా కేంద్రాలకు తెలియజేయాలని ఎంపీపీ డొక్కరి దానయ్య, మండల వ్యవసాయాధికారి కె.నాగరాజు రైతులకు సూచించారు. మందసలో విలేకరులతో వారు మంగళవారం మాట్లాడుతూ.. రైతుల వద్ద అమ్మకానికి ధాన్యం ఉంటే ఈ నెల 22వ తేదీలోగా జాబితాలను అందజేయాలని కోరారు. రైతుల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతోందన్నారు. అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.



కవిటి: మాణిక్యపురంలో రాగిజావ పథకం ప్రారంభించిన పీఏసీఎస్ చైర్మన్ దేవరాజ్‌సాహూ తదితరులు



టెక్కలి: సీతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి ఎంఈవో నాగభూషణరావు



కోటబొమ్మాళి: కొత్తపల్లిలో జావ అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు వెంకటరమణారావు



నందిగాం: రాగిజావను తాగుతున్న విద్యార్థులు

గోరుముద్ద ఆరోగ్యవంతంగా..

ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న గోరుముద్ద పథకంలో రాగిజావను కూడా చేరుస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. దీన్ని మంగళవారం నుంచి పిల్లలకు అందజేస్తూ ఆచరణలోకి తీసుకొచ్చారు. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే రాగిజావ పంపిణీ ప్రక్రియ ఉత్సాహ భరితంగా ప్రారంభమైంది. నాయకులు, అధికారులు, ఉపాధ్యాయ సిబ్బంది సమక్షంలో విద్యార్థులకు జావను అందించి తాగించారు.

- విద్యార్థులకు రాగిజావ పంపిణీ ప్రారంభం



టెక్కలి బాలికల ఉన్నత పాఠశాలలో రాగిజావను తాగుతున్న విద్యార్థినులు

కవిటి: రాగిజావ పిల్లల్లో శారీరక పోషణకు ఎంతగానో దోహదపడుతోందని పీఏసీఎస్ చైర్మన్ దేవరాజ్‌సాహూ, ఎంపీడీవో పి.సూర్యనారాయణ, ఎంఈఓ ధనంజయమజ్జి అన్నారు. మాణిక్యపురం, కవిటి తదితర పాఠశాలల్లో లాంఛనంగా రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

సోంపేట: జగనన్న గోరుముద్ద పథకంలో రాగిజావను కూడా చేరుస్తూ చర్యలు తీసుకోవడం ఎంతో శుభపరిణామమని జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద, స్థానిక సర్పంచ్ తడక జోగారావులు అన్నారు. పలాసపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో ఈ పథకం ప్రారంభమైంది.

టెక్కలి: టెక్కలి మండలంలో ఉత్సాహంగా రాగిమాల్ట్ పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. 89 పాఠశాలల్లో సుమారు 6,383 మంది విద్యార్థులకు తొలిరోజు రాగిజావను అందజేశారు. విద్యార్థులంతా ఇష్టంగా తాగారు.

మందస: రాగిజావ పంపిణీ కార్యక్రమం మండలంలోని అన్ని పాఠశాలల్లో ప్రారంభమైంది. అంబుగాం పాఠశాలల జరిగిన కార్యక్రమంలో ఎంపీపీడీ వాయలపల్లి తిరుమలరావు, సర్పంచ్ తిరునగిరి వెంకాయమ్మ పాల్గొన్నారు. మరికొన్ని పాఠశాల్లో ఆయా పంచాతీల సర్పంచ్‌లు జగన్నాథపురం పురుషోత్తం, సవర సుధాకర్, డాక్టర్ వైఎస్సార్ యూనివర్సిటీ బోర్డు సభ్యుడు బత్తిని లక్ష్మణ్, వైఎస్సార్ పార్టీ నాయకులు టి.సవరయ్య పాల్గొన్నారు.

నందిగాం: స్థానిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వై.హరిబాబు ఆధ్వర్యంలో రాగిజావ అందించే కార్యక్రమం ప్రారంభమైంది. పార్టీ నాయకుడు జద్యాడ జయరాం, విద్యాకమిటీ చైర్మన్ సనపల చిన్నారావు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండలంలోని 120 ప్రభుత్వ పాఠశాలల్లో రాగిజావ పంపిణీని ప్రారంభించినట్లు ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్ తెలిపారు. కొత్తపల్లి హైస్కూల్‌లో జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు, కోటబొమ్మాళి, హరిశ్చంద్రపురం, కురుడు హైస్కూళ్లలో సర్పంచ్‌లు కాళ్ల సంజీవరావు, గురువెల్లి కేశవరావు, కోతి చిన్నారావు, ఎంపీటీసీ సభ్యులు చుక్క లోకనాథం, బగాది దివాకర్, హెచ్ఎంలు సోమేశ్వరరావు, పైడి పోలినాయుడు, ఖగేశ్వరరావు, కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో వైస్ ఎంపీపీ దుక్క రోజారాణి ప్రారంభించారు.

వజ్రపుకొత్తూరు రూరల్: పల్లిసారధి, వజ్రపుకొత్తూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పి.గురయ్యనాయుడు విద్యార్థులకు రాగిజావను పంపిణీ చేశారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలోని మూడు హైస్కూళ్లు, ఐదు యూపీ పాఠశాలలు, పది ఎంపీపీ స్కూళ్లలో రాగిజావ పంపిణీ ప్రారంభమైంది. ఉదయపురం పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, కాశీబుగ్గ హైస్కూల్‌లో 14వార్డు కౌన్సిలర్, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు బెల్లాల శ్రీనివాస్, ఒడియా పాఠశాలలో ఉర్సాన అప్పలరాజు రాగిజావ పంపిణీ చేశారు.

వజ్రపుకొత్తూరు: బెండి, మహదేవిపురం పాఠశాలల్లో రాగిమాల్ట్ పంపిణీని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావుదొర ప్రారంభించారు. ఉద్దానం రామక్రిష్ణాపురంలో సర్పంచ్ చింత హేమారావు, పూండి గోవిందపురంలో మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు పాలిన ఉమామహేశ్వరరావు జావను పిల్లకు అందించారు. హెచ్ఎం దప్పల అప్పారావు, పీఎంసీ కమిటీ చైర్మన్ కల్యాణి పాల్గొన్నారు.

కంచిలి: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, జెడ్పీ హైస్కూల్‌లో రాగిజావ పంపిణీని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి ప్రారంభించారు. మండల విద్యాశాఖాధికారి ఎస్.శివరాంప్రసాద్, ఏపీఎం పి.ఉమారాణి, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి క్రిష్ణారావు, సాహుకారి చిరంజీవులు, ప్రధానోపాధ్యాయులు పూర్ణోధర దొళాయి, సీతారాంనాయుడు, వంకల దుర్యోధన, సత్యసాయి సేవాట్రస్ట్ ప్రతినిధి జగదీష్ పట్నాయక్ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురం ఉన్నత పాఠశాలలో 'రాగిజావ' పంపిణీ కార్యక్రమాన్ని జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ ప్రారంభించి మాట్లాడారు. మండపల్లి హైస్కూల్లో సర్పంచ్ పిట్ట శశిరేఖ, డొంకూరు, బూర్జపాడు హైస్కూల్స్‌ల్లో వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, కొళిగాం హైస్కూల్లో లోపింటి దీనబంధురెడ్డి, జగన్నాథపురంలో ఎంపీటీసీ సభ్యురాలు ఆశి మంథాకిని, తేలుకుంచిలో సర్పంచ్ పాతిర్ల రాజశేఖరరెడ్డి, శాసనాంలో సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి ప్రారంభించారు.

ఇచ్ఛాపురం: విద్యార్థుల ఆరోగ్యంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మున్సిపాలిటి పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, మున్సిపల్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల సిబ్బంది, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: నౌపడ, సంతబొమ్మాళి, సీతానగరం, మేఘవరం, దండుగోపాలపురం తదితర పాఠశాలల్లో రాగిజావ పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంఈవో జలుమూరు చిన్నవాడు మాట్లాడుతూ.. పిల్లలకు మంగళ, గురు, శని వారాల్లో రాగిజావ అందజేస్తామన్నారు.

పలాస: టెక్కలిపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ ఉంగ ప్రవీణసాయిక్రిష్ణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనరు దువ్వాడ రవి, కోరాడ కరుణకుమార్, ఎంపీటీసీ మాజీ సభ్యులు జామి రామారావు, పాలిన క్రిష్ణారావు, మద్దిల విశ్వనాథం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం: విద్యార్థులకు రాగిజావ అందజేస్తున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి



పలాస: పిల్లలకు రాగిజావ అందిస్తున్న నాయకులు



సోంపేట: పలాసపురంలో బాలికలకు రాగిజావ అందజేస్తున్న నాయకులు



మందస: అంబుగాంలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేస్తున్న దృశ్యం



కవిటి పాఠశాలలో మాట్లాడుతున్న ఎంపీడీవో సూర్యనారాయణ



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నారాయణమ్మ



సంతబొమ్మాళి: నౌపడలో రాగిమాల్ట్‌ను పంపిణీ చేస్తున్న దృశ్యం



కంచిలి: విద్యార్థినులకు రాగిజావ అందజేస్తున్న దేవదాస్‌రెడ్డి, లోలాక్షి తదితరులు



కాశీబుగ్గ ఒడియా పాఠశాలలో రాగిజావ చూపిస్తున్న విద్యార్థులు



వజ్రపుకొత్తూరు: రాగిజావను అందజేస్తున్న నాయకులు



వజ్రపుకొత్తూరు రూరల్: పల్లిసారధిలో రాగిజావ అందిస్తున్న ఎంపీపీ నీలవేణి



కాశీబుగ్గ: ఉదయపురంలో రాగిజావ పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ గిరిబాబు

'శోభకృత్'కు వినూత్న స్వాగతం



శోభకృత్ నామ సంవత్సరానికి లింగాలవలస జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు వినూత్నంగా స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణను మంగళవారం వివిధ రకాల ముగ్గులతో అలంకరించి తెలుగు సంవత్సరం ఉగాదిని స్వాగతించారు.
–టెక్కలి

స్పీకర్‌పై దాడి గర్హనీయం



కవిటి: మాట్లాడుతున్న సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లక్ష్మణరావు

కవిటి: ప్రజాస్వామ్య విలువల్ని కాలరాస్తూ అసెంబ్లీ సమావేశాల్లో స్పీకర్ తమ్మినేని సీతారాంపై ప్రతిపక్ష టీడీపీ సభ్యులు దాడి చేయడం అత్యంత దురదృష్టకరమూ, హేయమైన చర్య అని వైఎస్సార్‌సీపీ కవిటి మండల నాయకులు అన్నారు. దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు కవిటిలో పార్టీ నాయకులు విలేకరులతో మంగళవారం మాట్లాడారు. శాసనసభ కార్యకలాపాల్ని బాహ్యప్రపంచానికి చేరకుండా ముఖాల ఎదుట ప్లకార్డులు అడ్డం పెట్టుకుని.. విలువైన సభాగౌరవాన్ని మంటగలిపిన ప్రతిపక్ష ఎమ్మెల్యేలు అప్రజాస్వామిక చర్యలకు దిగడం గర్హనీయమన్నారు. సమావేశంలో జేసీఎస్ మండల కన్వీనర్ జల్లు యుగంధర్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, పీఏసీఎస్ చైర్మన్ దేవరాజ్ సాహూ, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, కోఆప్షన్‌సభ్యుడు పి.చంద్రశేఖర్, పి.నీలాచలం, దుద్ది ధర్మారావు, పి.జయరావు, ఎం.కృష్ణారావు, బృందావన్‌దొళాయి, కృష్ణదొళో, బి.రమణమూర్తి, సంతోష్ సాహూ, దీపక్‌బెహరా, దుర్యోధన పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రామారావుకు అభినందనలు



ఎమ్మెల్సీ రామారావుకు జ్ఞాపిక అందజేస్తున్న సచివాలయ ఉద్యోగ సంఘం నాయకులు

కవిటి: స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికైన నర్తు రామారావును ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం (ఏపీవీడబ్ల్యూజీఈఏ) నాయకులు, జిల్లా బెంతో ఒరియా కుల సంఘం ప్రతినిధులు మంగళవారం కొత్తపుట్టుగలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం, జ్ఞాపిక అందజేసి అభినందలు తెలియజేశారు. తమతమ సంఘాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీకి విజ్ఞప్తి చేశారు.

పాఠశాలలో మొక్కలు నాటివేత

పలాస: అడవులు భూమికి ఊపిరి తిత్తుల్లాంటివని బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వైకుంఠరావు అన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మంగళవారం పాఠశాలలో మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు పాటుపడాలని చెప్పారు. పాఠశాలలోని హరితదళం క్లబ్, జూనియర్ రెడ్‌క్రాస్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎన్జీసి క్లస్టర్ కోఆర్డినేటరు కొయ్యల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోరుభద్ర పాఠశాలలో..

సంతబొమ్మాళి: అడవుల రక్షణ అందరి బాధ్యతని బోరుభద్ర జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం టి.వి.రమణమూర్తి అన్నారు. పాఠశాల అవరణలో నేషనల్ గ్రీన్ కోర్ క్లస్టర్ కోఆర్డినేటర్ టి.లోకేశ్వరరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ప్రతి విద్యార్థి తన పుట్టిన రోజు సందర్భంగా ఒక మొక్కనాటి సంరక్షించాలని కోరారు. సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం, ఉపాధ్యాయులు పి.తిరుపతిరావు, బి.తాతారావు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

నందిగాం: రానున్న వేసవి దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో మంచినీటి సమస్యలు లేకుండా చూడాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో హెచ్‌వీ రమణమూర్తి అధ్యక్షతన మండలపరిషత్ సిబ్బంది, బోర్‌మెకానిక్‌లు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రానున్న మూడు నెలలు ఎక్కడా నీటి ఎద్దడి తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వాటర్ స్కీమ్ బోర్లు మరమ్మతులకు గురైతే మండలపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌సెల్‌కు సమాచారం అందించాలని సూచించారు. సమావేశాల్లో ఏపీఓ నాగరాజు, ఈపీ ప్రకాష్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఇచ్ఛాపురం: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి విద్యార్థులకు సూచించారు. మంగళవారం పురుషోత్తపురం, రత్తకన్న మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో వార్షికోత్సవంతో టెన్త్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రచారవిభాగ జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, ఎంఈవో కె.అప్పారావు, కౌన్సిలర్ చిడిపోతు జగన్నాయకులు, హెచ్ఎంలు వైలత, పావని పాల్గొన్నారు.

లక్ష్యం సాధించాలి

టెక్కలి రూరల్: విద్యార్థులు పెట్టుకున్న లక్ష్యాన్ని సాధించాలని నర్సింగపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం సోమేశ్వరరావు అన్నారు. టెన్త్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పరీక్ష బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు డ్యాన్సులతో అలరించారు. ఉపాధ్యాయులు ఐ.చిన్నవాడు, ఆర్.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పిడుగు బాధితులను ఆదుకోవాలి

కాశీబుగ్గ: టెక్కలి మండలం దీపావళి గ్రామంలో పిడుగుపడి 78 జీవాలు చనిపోయిన నేపథ్యంలో వాటి కాపరులను ప్రభుత్వం ఆదుకోవాలని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు రాపాక చిన్నారావు యాదవ్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మేకలు, గొర్రెలు చనిపోవడంతో వాటిపై ఆధారపడిన ఆరు కుటుంబాలు ఉపాధి కోల్పోయారన్నారు.

బీమా చెక్కు అందజేత

సంతబొమ్మాళి: నౌపడ గ్రామానికి చెందిన పిన్నింటి ఎండయ్య గత ఏడాది చెరువులో పడి మృతి చెందారు. దీంతో నామినీగా ఉన్న కోడలు కనకమ్మకు వైఎస్సార్ బీమా పథకం ద్వారా మంజూరైన నాలుగు లక్షల 90 వేల రూపాయల చెక్కును సర్పంచ్ బృందాదేవి ద్వారా మంగళవారం అందజేశారు. పీఏసీఎస్ డైరెక్టర్ పి.రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ఎల్.దమయంతి, పంచాయతీ కార్యదర్శి ఎన్. శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

తక్షణసాయం..

కాశీబుగ్గ: మున్సిపాలిటీ 19వవార్డు సూదికొండకు చెందిన ప్రశాంత్‌కుమార్‌దాస్ ఇటీవల మరణించారు. దీంతో ఆ కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం ద్వారా సాయం మంజూరైంది. వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి శిష్టు గోపి బాధిత కుటుంబానికి తక్షణ సాయంగా రూ.10 వేలు నగదు, రూ.90 వేలు డీడీ అందించారు. సచివాలయం అడ్మిన్ ధర్మారావు, వెల్ఫేర్ కార్యదర్శి ఎరమ్మ, వలంటీర్ జమున, నాయకులు బగాది సింహాచలం, సారధి పాల్గొన్నారు.

రైతుకులం అధ్యక్షుడుగా కూర్మరెడ్డి

ఇచ్ఛాపురం: మున్సిపాలిటి పరిధిలోని రైతుకులం అధ్యక్షుడుగా టి.కూర్మరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జామి ఎల్లమ్మ గుడి ప్రాంగణంలో నియోజకవర్గ రైతుకుల అధ్యక్షుడు జన్నెల ప్రసాదరావు అధ్యక్షతన సమావేశమై నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షులుగా పరపటి దానయ్య, కార్యదర్శిగా దక్కత విశ్వనాథం, సహాయ కార్యదర్శిగా చాట్ల ఫకీర్ నియమితులయ్యారు.

దౌర్జన్యం కేసులో జైలుశిక్ష

నందిగాం: మండలంలోని కొత్త అగ్రహారంలో అప్పిగట్ల వల్లభ నారాయణకుమార్‌కు చెందిన స్థలాన్ని ఆక్రమించి, దౌర్జన్యం చేసి బెదించిన కేసులో అదే గ్రామానికి చెందిన బొండాడ పాపయ్య, బొండాడ కామయ్యలకు జైలు శిక్ష పడిందని నందిగాం ఎస్సై మహమ్మద్ అమీర్ అలీ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.